మానుకోట బరిలో 23మంది..

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 29 : మానుకోట పార్లమెంట్ మొత్తం 23 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్ సోమవారం తెలిపారు. అజ్మీరా సీతారాంనాయక్(బీజేపీ), మాలోత్ కవిత(బీఆర్ఎస్), పోరిక బలరాంనాయక్(కాంగ్రెస్), కోనేటి సుజాత(బహుజన సమాజ్ పార్టీ), మైపతి అరుణ్‌కుమార్(ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్), బూర్క కృష్ణవేణి(సోషలిస్ట్ పార్టీ ఇండియా), బానోత్ లింగ్యా(బ్లూ ఇండియా పార్టీ), జాటోత్ రఘువర్మ, (అలియన్స్ డెమోక్రసీ పార్టీ), రవ్వ భద్రమ్మ(ధర్మ సమాజ్ పార్టీ), వాంకుడోత్ రవికుమార్(తెలంగాణ జాగీర్ పార్టీ), సోడే వెంకటేశ్వర్లు(గోండ్వానా దండ్ కారణ్య పార్టీ), సోయమ్ కన్నరాజు(గోండ్వానా గణతంత్ర పార్టీ), స్వతంత్రులు బోడ అనిల్‌కుమార్, గుగులోత్ శేఖర్, చందా లింగయ్య, పాల్వంచ దుర్గ, డీవీ నాయక్, పడిగ ఎర్రయ్య, పాయం సింగరాజ్, బానోత్ ప్రేమ్ నాయక్, బానోత్ లింగ్యా నాయక్, బోడ ప్రశాంత్, మోకాళ్ల మురళీకృష్ణ బరిలో ఉన్న వారిలో ఉన్నారు.

అన్నపురెడ్డిపల్లిలో కాంగ్రెస్ సమావేశం రసాభాస

కాంగ్రెస్‌లో బయటపడ్డ వర్గపోరు

వాగ్వాదం చేసుకుంటున్న నాయకులు

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 29: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వనమా గాంధీ అధ్యక్షతన సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం రసాభాసగా ముగిసింది. కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా బహిర్గతమయ్యాయి. మండల అధ్యక్షుడు వనమా గాంధీ రేణుక చౌదరి ప్రధాన అనుచరుడు దోసపాటి రాంబాబును వేదికపైకి ఆహ్వానించగా మంత్రి పొంగులేటి ప్రధాన అనుచరుడు పర్సా వెంకటేశ్వరరావు అడ్డుకొని ఆగ్రహం వ్యక్తం చేశాడు. గతంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని ఇక్కడికి రావడానికి వీలు లేదని వాదించడంతో దోసపాటి సభ నుంచి వెళ్లిపోయాడు. దీంతో సభలో గందరగోళం నెలకొన్నది. పాత కాంగ్రెస్ నాయకులను సైతం వేదిక పైకి పిలవలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్గ విభేదాలతో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

అధ్యాపకుల టెస్ట్, డెమో పరిశీలన

డెమో పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్

భద్రాచలం, ఏప్రిల్ 29: గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని కాలేజ్ ఆఫ్ ఎక్స్‌లెన్సులలో ఫిజిక్స్, కెమిస్ట్రీ బోధిస్తున్న అధ్యాపకులకు టెస్ట్, డెమోను సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో పీవో ప్రతీక్ జైన్ పరిశీలించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం, కిన్నెరసాని, దమ్మపేట, ఖమ్మంలోని సీఈ ఓలలో పనిచేస్తున్న 15 మంది అధ్యాపకులు హాజరయ్యారు. పీవో మాట్లాడుతూ.. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, ఎంసెట్, నీట్‌లలో కోచింగ్ ఇచ్చేందుకు ప్రస్తుతమున్న ఫ్యాకల్టీ పనితీరు సరిగ్గా లేదని అన్నారు. అందుకే, కొత్త ఫ్యాకల్టీ ఎంపిక కోసం ఈ టెస్ట్, డెమో నిర్వహించినట్లు చెప్పారు. మరోసారి టెస్ట్, డెమో నిర్వహించిన తర్వాత ఎంపిక చేస్తామన్నారు. ఏపీవో (జనరల్) డేవిడ్ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, గురుకులం ఏవో నరేందర్ పాల్గొన్నారు.

అర్హతకు మించిన వైద్యం చేయొద్దు

ప్రైవేటు రక్త పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ స్పందన

చర్ల, ఏప్రిల్ 29: గ్రామీణ వైద్యులు తమ అర్హతకు మించిన వైద్యం చేయొద్దని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ స్పందన అన్నారు. చర్లలోని ప్రవేటు ఆసుపత్రులు, రక్త పరీక్షాకేంద్రాలను ఆమె సోమవారం సందర్శించారు. ఈ కేంద్రాల అనుమతి–అర్హత వివరాలను తెలుసుకున్నారు. డెంగీ, మలేరియా కేసులు వస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తెలపాలన్నారు. లక్ష్మి కాలనీలో చర్ల(కొయ్యూరు) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని పరిశీలించారు. చర్ల పీహెచ్‌సీ డాక్టర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి పర్సనల్ జీఎంగా సామ్యూల్ సుధాకర్

కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్ 29: కొత్తగూడెం సింగరేణి సూపర్‌బజార్ ఎండీ సామ్యూల్ సుధాకర్‌కు పర్సనల్ జీఎం(వెల్ఫేర్, ఆర్‌సీ)గా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. పర్సనల్ జీఎం కె.బసవయ్య మంగళవారం ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో సామ్యూల్ సుధాకర్ నియమితులయ్యారు.

అత్తారింటికని బయల్దేరిన.. కొత్త అల్లుడు అదృశ్యం

పాల్వంచ రూరల్, ఏప్రిల్ 29: పెళ్లయిన నెల రోజుల తర్వాత, అత్తారింటికి వెళ్లిన అల్లుడు అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని చిరుతానిపాడుకు చెందిన పద్దం ఉంగయ్యకు, కొత్తూరు(ఉల్వనూరు)కు చెందిన మడవి ఉంగితో నెల రోజుల క్రితం వివాహమైంది. ఉంగి, ఈ నెల 26న తన బంధువులతో కొత్తూరు వెళ్లింది. అదే రోజు సాయంత్రం భర్త ఉంగయ్య, తాను కూడా కొత్తూరు వెళుతున్నానని ఇంట్లో చెప్పి బయల్దేరాడు. రెండవ రోజు 27వ తేదీన ఉంగి, తన అత్తారింటికి తిరిగొచ్చింది. నీ భర్త ఉంగయ్య ఏడని ఆమెను మామ భీమయ్య ప్రశ్నించాడు. తనకు తెలియనదని, తమ ఇంటకే రాలేదని జవాబిచ్చింది. దీంతో ఉంగయ్య తండ్రి, కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. అన్నిచోట్ల ఆరా తీసినా ఆచూకీ తెలియలేదు. భీమయ్య ఫిర్యాదుతో రూరల్ పోలీసుల కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
WANTED
jobs
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899, 9640468899
NT-311840-All
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయండి

మాట్లాడుతున్న దిండిగాల రాజేందర్

మాట్లాడుతున్న మానె రామ

బీఆర్ఎస్ జెండాలతో వరప్రసాద్, బాలునాయక్

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 29: కేసీఆర్ రోడ్ షోకు ప్రజలు అధిక సంఖ్యలో భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మహబూబాబాద్ జిల్లాలో మే 1న జరిగే రోడ్ షోను జయప్రదం చేసేందుకు గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మే 1న మహబూబాబాద్ జిల్లా గులాబీ మయమవుతుందని, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోతు కవిత భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ పదిలంగా ఉందనడానికి కేసీఆర్ చేస్తున్న రోడ్ షోకు ప్రజలు లక్షలాదిగా తరలి రావడమే నిదర్శనమని అన్నారు. మండల అధ్యక్షుడు శీలం రమేష్, వైస్ ఎంపీపీ ప్రమోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఖమ్మంపాటి రేణుక, నాయకులు హనుమ తదితరులు పాల్గొన్నారు.

సారపాక, ఏప్రిల్ 29: కొత్తగూడెంలో జరిగే కేసీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపి రెడ్డి రమణారెడ్డి పిలుపునిచ్చారు. మండలం నుంచి పెద్దసంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల బాధ్యులు పెద్ద ఎత్తున రోడ్‌షోకు కొత్తగూడెం తరలిరావాలని కోరారు.

కృష్ణభద్రాచలం, ఏప్రిల్ 29: కొత్తగూడెంలో మంగళవారం జరిగే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రోడ్ షోను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మానె రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్ పిలుపునిచ్చారు. వారు సోమవారం పార్టీ స్థానిక కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. నాయకులు కోటగిరి ప్రబోధ్‌కుమార్, తాండ్ర వెంకట రమణారావు, రేపాక పూర్ణ, ఆకోజు సునీల్ కుమార్, కోలా రాజు తదితరులు పాల్గొన్నారు.

టేకులపల్లి, ఏప్రిల్ 29: నేడు కొత్తగూడెంలో కేసీఆర్ నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, బోడ బాలూనాయక్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో వారు మాట్లాడారు. రోడ్ షోకు బీఆర్ఎస్ శ్రేణులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లాలని కోరారు.

చండ్రుగొండ, ఏప్రిల్ 29: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొత్తగూడెంలో మంగళవారం నిర్వహించనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని జడ్పీటీసీ కొణకండ్ల వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చాడు. సోమవారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల్లో నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కేసీఆర్ రోడ్ షో నిర్వహిస్తున్నారని, దీనికి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలించాలని కోరారు. దార వెంకటేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, భూపతి రమేశ్, సూర వెంకటేశ్వరరావు, మేడా మొహన్‌రావు, నల్లమోతు వెంకట నారాయణ, గాదె లింగయ్య, ఉన్నం నాగరాజు, సత్తి నాగేశ్వరావు, గుగులోత్ శ్రీనివాస్‌నాయక్, గుగులోత్ రమేశ్, పాండ్ల అంజన్‌రావు, కళ్లేం వెంకటేశ్వర్లు, అంచ కృష్ణ, పూసం వెంకటేశ్వర్లు, ఇస్లావత్ వీరన్న, ఆంగోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేటీపీఎస్‌లో ముగిసిన క్రీడలు

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న సీఈ లక్ష్మయ్య

పాల్వంచ, ఏప్రిల్ 29 : కేటీపీఎస్ వేదికగా జరుగుతున్న ఇంటర్ ప్రాజెక్ట్స్ అథ్లెటిక్స్, కబడ్డీ పోటీలు సోమవారం ముగిశాయి. అథ్లెటిక్స్ పోటీల్లో కేటీపీఎస్ ఏడో దశకు చెందిన సబ్ ఇంజినీర్ సతీష్ ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించారు. కబడ్డీలో మొదటిస్థానంలో జూరాల ప్రాజెక్టు, రెండో స్థానంలో కేటీపీఎస్ జట్టు, మూడోస్థానంలో వైటీపీఎస్ జట్టు సాధించాయి. కేటీపీఎస్ 5, 6 దశల స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో టీఎస్ జెన్కో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ముగిశాయని అధికారులు చెప్పారు. టీఎస్ జెన్కో డైరెక్టర్ ధర్మల్ లక్ష్మయ్య చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. సీఈలు ప్రభాకర్‌రావు, వెంకటేశ్వరరావు, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సీఈ శ్రీనివాసబాబు, స్పోర్ట్స్ ఆఫీసర్ లోహిత్ ఆనంద్, వీరస్వామి, వెంకటేశ్వర్లు, రాజు, కట్టా శ్రీధర్, బరిగెల రాజు, లక్ష్మణ్, భీముడు నాయక్ పాల్గొన్నారు.

తప్పులు జరిగితే కఠిన చర్యలు

- ఎన్నికల సిబ్బందిని హెచ్చరించిన కలెక్టర్

ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 29 (నమస్తే తెలంగాణ): ఎన్నికల నిర్వహణలో ఎలాంటి తప్పులు జరిగినా కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల సిబ్బందిని జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ ప్రియాంక ఆల హెచ్చరించారు. ఈవీఎంలపై సిబ్బందికి అవగాహన ఉండాలన్నారు ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇచ్చేందుకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను ఎన్నికల అధికారి కేటాయించారు. ఆర్డీవో కార్యాలయంలోగల ఈవీఎం గోదాములోని ఓటింగ్ యంత్రాలను సోమవారం పరిశీలించారు. అధికారులు, సిబ్బందితో ఆమె మాట్లాడారు. ఎన్నికల సిబ్బంది, వివిధ స్థాయిల్లోని అధికారులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్(ఈవీఎం) పనితీరుపై, ఎన్నికల నియమావళిపై పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల విధుల్లో ఏ చిన్నపాటి తప్పు జరిగినా చర్యలు తీవ్ర స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. కొత్తగూడెం ఆర్డీవో మధు, తహసీల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ డీటీ రంగా ప్రసాద్, ఎలక్షన్ సెల్ సహాయక సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

పాల్వంచ, ఏప్రిల్ 29: పట్టణంలోని గట్టాయిగూడెం పాఠశాల 2004–05 బ్యాచ్ ఏడవ తరగతి విద్యార్థులు కుటుంసమేతంగా అదే పాఠశాలలో సోమవారం ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సాయంత్రం వరకు ఆటపాటలతో సరద సరదాగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు శనగ రాంచందర్ రావు, మాధవి, సలీం, భవానిలను సన్మానించారు. పాఠశాల హెచ్ఎం రేణుక, పూర్వ విద్యార్థులు అబ్దుల్, అనిల్, అప్పలనాయుడు, సాయి, కిరణ్, ఉదయ్, శ్రీను, కుమార్, భవాని, స్వాతి, మౌనిక, జ్యోతి, పావని, విశాల, రోజారాణి, శైలజ, హిమవర్షిణి, రంజని, ముత్యావతి, అనూష్, శరణ్య పాల్గొన్నారు.

250 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 29: మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీ లైన్ సురక్ష హాస్పిటల్ లేన్‌లోగల 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను విద్యుత్ సిబ్బంది సోమవారం మార్చారు. 250 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను అదే స్థానంలో ఏర్పాటు చేశారు. లో ఓల్టేజీ సమస్య సమస్యను నివారించేందుకు కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.

ఓమెగా హాస్పిటల్‌లో నర్సింగ్ ఉద్యోగాల్లో చేరిన విద్యార్థినులు

మాకు ఉద్యోగాలు వచ్చాయోచ్..!

భద్రాచలం, ఏప్రిల్ 29: 'మేం సాధించాం.. మాకు ఉద్యోగాలొచ్చాయోచ్..!' అని, సంబురపడుతున్నట్లుగా కనిపిస్తున్న ఈ ఫొటోలోని యువతులంతా భద్రాచలంలోని మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థులు. వీరు ఇటీవల బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసుకున్నారు. క్యాంపస్ సెలక్షన్స్ ద్వారా ఇక్కడి నుంచి మొత్తం 40మంది విద్యార్థినులను నర్సింగ్ ఉద్యోగాలకు హైదరాబాద్‌లోని ఓమెగా హాస్పిటల్ ఎంపిక చేసుకుంది. వీరంతా సోమవారం విధుల్లో చేరారు. ఆ సంతోషంతో ఇలా ఫొటోకు ఫోజిచ్చారు. వీరిలో ఎక్కువమంది మారుమూల గ్రామాల్లోని పేద కుటుంబాలకు చెందిన వారే. వీరిని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, చైర్మన్ డాక్టర్ బి.సుబ్బరాజు, డైరెక్టర్లు పి.రాజశేఖర్, ఆది మోహనరావు, జీవీవీ సుదర్శనరావు, వి.జయభారతి, ఎస్ఎన్‌వీ రామారావు అభినందించారు.

3న మోడల్ ఎప్‌సెట్, నీట్

వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 29: మే 3న మోడల్ ఎప్‌సెట్, నీట్ నిర్వహించనున్నట్లు ఎస్ఎఫ్ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు బొంతు రాంబాబు తెలిపారు. వీటికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను స్థానిక మంచికంటి భవన్‌లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఎప్‌సెట్, నీట్‌పై విద్యార్థుల్లో ఆందోళనను, భయాన్ని పోగొట్టడంతోపాటు అవగాహన పెంచేందుకు ఈ మోడల్ పరీక్షలు ఉపయోగపడతాయని అన్నారు. కేఎల్ఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఎప్‌సెట్, మధ్యాహ్నం 2.00 నుంచి 5.20 గంటల వరకు నీట్ ఉంటుందని, చెప్పారు. రాయదలిచిన విద్యార్థులు రూ.100 ఎంట్రీ ఫీజుతో పేర్లు నమోదు చేసుకోవచ్చని అన్నారు. మరింత సమాచారానికి 9492930835, 9014304293, 9912705719, 6301647631 నంబర్లలో సంప్రదించవచ్చని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, మాజీ నాయకుడు లిక్కి బాలరాజు, నాయకులు వీరభద్రం, కాళంగి హరికృష్ణ, ప్రవీణ్, మందా నాగకృష్ణ, జమ్మి అశోక్, జునుమాల వంశీ, తిరుపతిరావు పాల్గొన్నారు.

చర్లలో ఫ్లాగ్ మార్చ్

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

చర్ల, ఏప్రిల్ 29: పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూసేందుకు పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సోమవారం సాయంత్రం చర్లలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి గాంధీసెంటర్, బస్టాండ్, అంబేద్కర్ సెంటర్, తహసీల్ కార్యాలయం మీదుగా సాగిన ఫ్లాగ్ మార్చ్‌లో సీఐ రాజువర్మ పాల్గొన్నారు.

పోలీస్ కుటుంబాలకు చెక్కులు అందజేత

చెక్కు ఇస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 29: వివిధ కారణాలతో మృతిచెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు చెక్కులను ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజు సోమవారం తన కార్యాలయంలో అందజేశారు. టేకులపల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ బి.కృష్ణయ్య కుటుంబానికి రూ.లక్ష, కొమరారం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎం.సైదేశ్వరరావు కుటుంబానికి రూ.8లక్షలు, కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పి.శ్రీదేవి కుటుంబానికి రూ.8లక్షలకు చెక్కును ఎస్పీ అందించారు. పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, డీపీవో సూపరింటెండెంట్ సత్యవతి, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణయ్య, జూనియర్ అసిస్టెంట్ మధు, పీఆర్‌వో దాములూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తనిఖీ చేస్తున్న డీసీవో

అశ్వారావుపేట, ఏప్రిల్ 29: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డీసీవో కుర్షిద్ స్థానిక అధికారులను ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం సేకరణ జరగాలని సూచించారు. మండలంలోని ఊట్లపల్లి, జమ్మిగూడెం, నారాయణపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలని, మెడికల్ డిపార్ట్‌మెంట్‌లో సమన్వయం చేసుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం సేకరించాలని, రైతులకు నగదు చెల్లింపులు ఎప్పటిప్పుడు చేస్తున్నామని చెప్పారు. ఆయన వెంట నారాయణపురం సొసైటీ అధ్యక్షుడు నిమ్మల పుల్లారావు, అశ్వారావుపేట సొసైటీ సీఈవో మానేపల్లి విజయ్ బాబు, సిబ్బంది ఉన్నారు.

అంగన్‌వాడీలో పోషణ్ అభియాన్

నారాయణపురంలో పోషణ్ అభియాన్‌లో అంగన్‌వాడీ టీచర్లు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 29: మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మావతి మాట్లాడుతూ.. 5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను ప్రాథమిక పాఠశాలల్లో చేర్పించేలా ఏర్పాట్లు చేయాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. టీచర్లు ఎస్ సుందరి, సావిత్రి, బి రాణి, ఎం వెంకటమ్మ, పీ వెంకాయమ్మ, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 29: రజకుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, ఆరు గ్యారెంటీల అమలు చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు డిమాండ్ చేశారు. స్థానిక రింగ్ రోడ్డు సమీపంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. యాబై సంవత్సరాలు పైబడిపన రజకులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి రజక సొసైటీకి రూ.30 లక్షలు రుణం ఇవ్వాలని తెలిపారు. అన్నపురెడ్డిపల్లి మండలం, ఎర్రగుంట గ్రామంలో రజకులకు చెందిన రహదారికి సీసీ రోడ్డు మంజూరు కాగా ఆ రోడ్డు కావాలనే మధ్యలో నిలుపుదల చేయడం కక్ష సాధింపు చర్యేనని మండిపడ్డారు. కార్యక్రమంలో బుచ్చిబాబు, తలుపుల నాగేశ్వరరావు, గుమ్మడి ఆదినారాయణ, దూదిగం సత్యనారాయణ, పల్లంటి సాయి, గాడిచర్ల శ్రీను, రాయల కృష్ణ, అప్పన్న, శ్రీను ఉన్నారు.

బావి పూడికతీత

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 29: మండల పరిధిలోని మొండితోగు పంచాయతీలో తాగునీటి సరఫరా కోసం అధికారులు బావి పూడికతీత పనులను ప్రారంభించారు. నీటి ఎద్దడి నివారణ కోసం మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు ప్రత్యామ్నాయంగా చర్యలు చేపట్టారు. మండల పరిషత్ అధికారి ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి అదేశాలతో పంచాయతీ స్పెషల్ అధికారి నిర్మల పూడికతీత పనులను ముమ్మరం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోజెశ్‌కుమార్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

టేకులపల్లి, ఏప్రిల్ 29: ఒంటరిగా నిద్రిస్తున్న వృద్ధురాలిపై ఎనిమిది నెలల క్రితం లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిపై బోడు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైనట్లు ఎస్సై శ్రీకాంత్ సోమవారం తెలిపారు. మండలంలోని కొప్పురాయి పంచాయతీలో గత సంవత్సరం ఆగస్టు 29 రాత్రి 11 గంటలకు గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలిపై అదే గ్రామానికి చెందిన చీమల రామయ్య (56) లైంగికదాడికి పాల్పడ్డాడు. అప్పటి నుంచి అతను కనిపించకుండా వెళ్లిపోయి తిరిగి ఈ నెల 23న గ్రామానికి చెందిన 46 సంవత్సరాల వితంతు మహిళపై రాత్రి 12 గంటల సమయంలో లైంగికదాడికి యత్నించాడు. దీంతో ఆమె కేకలు వేయగా చుట్టుపక్కల వారు పట్టుకొని దేహశుద్ధి చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిందితుడిని సోమవారం విచారించగా గతంలో వృద్ధురాలిపై లైంగిక దాడికి పాల్పడినట్లు, వితంతువుపై లైంగిక దాడికి యత్నించినట్లు ఒప్పుకున్నాడు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్ మాట్లాడుతూ.. మహిళపై ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

నగదు స్వాధీనం

ఇల్లెందు రూరల్, ఏప్రిల్ 29: ఎటువంటి ఆధారాలు లేకుండా తర